

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం
14 జనవరి 2026 పేజీలు : 08

## భోగి భాగ్యాల పంట..
# భోగి మంట







**ప్రతి ఒక్కరికి భోగి అంటే భోగభాగ్యల నిచ్చేదని విశ్వాసిస్తారు. పాత జ్ఞాపకాలను.. పాత చెడులను భోగి మంటలో అహుతి చేసి ప్రతి ఒక్కరి జీవితంలో భోగి వెలుగునింపుతుందని అందరి ప్రగాడ విశ్వాసం. పాత రోజుల్లో రైతులు భోగి పండగ నాటికి వరి ధాన్యాన్ని ఇళ్లకు చేర్చడం అనవాయితీగా వచ్చేది. కాలక్రమే ణా వచ్చిన మార్పులు పచ్చని వరి పంట, నేల తల్లికి పచ్చని బొట్లులా.. ఇప్పుడు ఆలా రాలుతుంది. పసిడి పంటలతో, ధాన్యపు రాసుల తో ప్రతి ఇంట భోగి పండుగ భోగభాగ్యలను ఇచ్చేదిగా భావించి చిన్న.. పెద్ద అనే తేడా లేకుండా బ్రహ్మ ముహర్తంలో భోగి మంటను వెలిగించి ప్రతి ఇంట పాత చెడులను భోగి మంటలో దగ్ధం చేస్తారు. అలాంటి భోగి పర్వదినోత్సవం నేడు అందరూ జరుపుకోనున్నారు.**

*నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :*

సంక్రాంతికి ఒక రోజు ముందు భోగి పండుగతో సంబరాలు మొదలవుతాయి. ఈ భోగి పళ్ళు భోగి పండుగ రోజు సాయంత్రం సూర్యాస్తమయానికి ముందు అంటే.. సాయంత్రం 5 గంటల్లోపు చేయాలి. ఇది దృష్టి దోషం తొలగించడానికి శుభకరం అని పెద్దలు చెప్తారు. సూర్యాస్తమయం తర్వాత చేయకూడదు. ఎందుకంటే అప్పుడు

-మిగతా 2లో




## మెట్ట ప్రాంత అభివృద్ధికి
# కట్టుబడి ఉన్నాం



- అనంతసాగరం మండలం ఎగువపల్లి, మర్రిపాడు మండలం రాజుపాలెంలలో వీపీఆర్ అమృతధార వాటర్‌ప్లాంట్ ప్రారంభం
- సోమశిల హై లెవెల్ కెనాల్ పూర్తి చేస్తాం
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి ఆనం

*ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :*

ఆత్మకూరులో మెట్ట ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి అనంతసాగరం మండలం ఎగువపల్లి, మర్రిపాడు మండలం రాజుపాలెంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీపీఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్‌లను వారు ప్రారంభించారు. ఎగువపల్లిలో రూ.25 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు ప్రారంభించారు. రాజుపాలెంలో రూ.10 లక్షల ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సిమెంట్ రోడ్‌లను ఓపెన్ చేశారు.

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు ఒక అనుభవం ఉన్న నాయకులు ఆనం ఆత్మకూరుకు ఉండటం చాలా గొప్పదన్నారు. ఆయన సారధ్యంలో ఆత్మకూరు అభివృద్ధిలో

-మిగతా 2లో

## ముమ్మాటికీ రాయలసీమ ద్రోహి
# జగన్ రెడ్డే !

- ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆరోపణ



8లో..

## ప్రగతికి ప్రతీకగా..
# భోగి పండుగ

- ప్రజలకు మంత్రి నారాయణ శుభాకాంక్షలు
- భోగి వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారాయణ

వివరాలు 2లో





3

## అంగరంగ వైభవంగా సామూహిక సంక్రాంతి
# సంబరాలు



06


## పోలీస్ శాఖకు బొలెరో వాహనాలు
# బహుకరణ

# పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సర్పంచ్ ఎన్.సుజనా, ఈవో కె.రామారావు, పాలకవర్గం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని జరిపించారు. 50 మంది కార్మికులకు బియ్యం, నిత్యవసరాలు, యూనిఫామ్, పాదరక్షలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి ఆరోగ్య దేవతలని, వారి క్షేమాన్ని కోరుకోవడం అందరికి మంచిగా ఉంటుందన్నారు. ఎండనక వాననక కష్టనష్టాలను లెక్కించగా, ప్రజల ఆరోగ్యం కోసం పనిచేసే కర్తలని, అలాంటి వారికి ఈ యొక్క సహాయం అందించడం శుభ పరిణామమన్నారు. సమాజంలో వారి వల్లే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉన్నారని, కావున అలాంటి వారిని గౌరవించడం మన సంప్రదాయమన్నారు. ఈ సంక్రాంతి పర్వదినాన ఎలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం సర్వదా శ్రేయస్కరం అన్నారు. కావున ఈ సంక్రాంతి పండుగ వారి జీవితాలలో వెలుగులు నింపాలని, ఆరోగ్య ఐశ్వర్యాలు కలగాలని మనసారా ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ వనిపెంట హైమావతి, ఉప సర్పంచ్ గున్నం సుశీల, మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు రాజగో పాల్ రెడ్డి, ఎన్.రాయుడు, పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, పి.మాల్యాద్రి, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# దూదేకుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ నెల్లూరు జిల్లా దూదేకుల అసోసియేషన్ క్యాలెండర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా బీద మస్తాన్ రావు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం దూదేకుల జిల్లా కమిటీ అధ్యక్షులు షేక్ సలీమ్ వారి అసోసియేషన్ గుర్తింపుగా తన చేతుల మీదుగా క్యాలెండర్ విడుదల చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అలాగే ఈ ఏడాది కూడా క్యాలెండర్‌ను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో దూదేకుల అభివృద్ధికి పాటు పడుతానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ మస్తానమ్మ, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ దిల్షాద్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ షేక్ మస్తాన్ సాహెబ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి షేక్ షరీఫ్, తిరుపతి జిల్లా యూత్ అధ్యక్షులు రహిమాన్, నాగూర్, కావలి అధ్యక్షులు షేక్ ఖలీల్ పాల్గొన్నారు.

# మెట్ట ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

*(మొదటి పేజీ తరువాయి)*



ముందుకు పోతోందని చెప్పారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు చేస్తున్నారని వివరించారు. ఆర్థికంగా ఏపీ ఇబ్బందుల్లో ఉన్నా.. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. మా విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 ప్లాంట్స్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు మంచి నీరు అందించే అవకాశం దక్కడం అదృష్టమని చెప్పారు. ఇందుకు సహకరించిన రమణయ్య, కొండయ్య తదితరులను అభినందించారు. ప్లాంట్ నిర్వహణ తమదేనని స్పష్టం చేశారు.

మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. మర్రిపాడు మండలంలో తాగునీరు, సాగునీరుకు ఎప్పుడూ ఇబ్బందులేనని, ఈ మండలంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చుతున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అప్పట్లో 1600 కోట్లతో సోమశిల కెనాల్స్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారన్నారు. గత 5ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎలాంటి అభివృధి చేయలేదని, ఏం సాధించడానికి సోమశిల ప్రాజెక్ట్ సందర్శన చేపట్టారని ప్రశ్నించారు. మొదటి చెరువుకు నీరునివ్వకుండా చివరి చెరువుకు నీరివ్వాలన్న వికృత ఆలోచన వైసీపీ నాయకుడని చెప్పారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేయచ్చని వైసీపీ నాయకులు నిరూపించారని, సోమశిల నుంచి మొదటి కాల్వ పని చేయకుండానే చివరి చెరువుకి నీళ్లు తీసుకుపోతామన్న ఒక అనాలోచితమైన కార్యక్రమాన్ని చేపట్టారని వివరించారు. సోమశిల హై లెవెల్ కెనాల్ పనులు సీఎం చంద్రబాబు సహకారంతో చేపడుతున్నట్లు వివరించారు. మెట్ట ప్రాంతాల్లో ఎక్కువ నీటి సాంద్రత లేనటువంటి ఈ ప్రాంతం మీద తప్పకుండా ముఖ్యమంత్రిగా దృష్టికి తీసుకెళ్లి వేగవంతంగా పనులు చేయడానికి ప్రయత్నం చేస్తామన్నారు. ఎంపీ ప్రభాకర్ రెడ్డి, మంత్రిగా తాను ఈ ప్రాంత అభివృద్ధికి కలిసికట్టుగా పని చేస్తామని వివరించారు. గత ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పు చేస్తే మన ప్రభుత్వం వడ్డీ కడుతోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి విరివిగా నిధులు మంజూరు చేస్తోందని, పల్లె పండుగ ద్వారా 318 కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 567 సీసీ రోడ్లకు 36.12 కోట్లకు నిధులు వెచ్చించామన్నారు. గోకులాల నిర్మాణాలు చేస్తున్నామన్నారు. అనంతసాగరం మండలంలో 79 సిసి రోడ్లకు



5.47 కోట్లు ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, టీడీపీ అనంతసాగరం మండల పార్టీ అధ్యక్షులు మెట్టుకూరి కృష్ణారెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సునితమ్మ, పార్లమెంటు పార్టీ కోశాధికారి కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, మర్రిపాడు మండల పార్టీ అధ్యక్షులు రమణయ్య, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, గుడి హరి రెడ్డి, అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతికి ప్రతీకగా భోగి పండుగ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** భోగి పండుగ సందర్భంగా జిల్లా, రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి నారాయణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలలో కీలకమైందని పేర్కొన్నారు, ఈ పండుగ కొత్త వెలుగులను, ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. భోగి మంటలు మనలోని చెడును, ప్రతికూలతను తొలగించి, కొత్త ఆశలకు, సానుకూలతకు స్వాగతం పలుకుతాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐకమత్యంతో ఈ పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. భోగి పండుగను పురస్కరించుకొని నగరంలోని స్టార్ట్ స్ట్రీట్ బజార్ వద్ద బాలాజీ నగర్, రంగనాయకులపేట, మూలపేట, పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భోగి మంటల కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, సన్నిహితులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన భోగి మంటల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో ముచ్చటించి, వారిని ఉద్దేశించి మాట్లాడారు. భోగి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలోకి కొత్త వెలుగులు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భోగి భాగ్యాల పంట.. భోగి మంట



*(మొదటి పేజీ తరువాయి)*

ప్రాముఖ్యత తగ్గుతుందని శాస్త్రాలు చెబుతాయి భోగి అంటే భోగ భాగ్యాలను అనుభవించే రోజు అని అర్థం. ఎలాగంటే పాడి పంటలు సమృద్ధిగా ఇండ్లకు వచ్చే కాల సమయం. ఈ రోజు సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి అభ్యంగన స్నానానంతరం ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేసుకొని పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటలలో పాత పనికిరాని బట్టలను, వస్తువులను వేసి పీడలను,అరిష్టాలను తొలగించుకుంటారు. తెల్లవారక ముందే భోగి మంటలతో మొదలుకుని కుటుంబంలో ఆనంద కోలాహలం ప్రారంభం అవుతుంది. మనలో ఉన్న బద్ధకాన్ని, అశ్రద్ధను, మనసులో ఉన్న చెడు తలంపులను ఈ భోగి మంటలలో వేసి ఈ రోజు నుండి నూతన ఆనంద, ఆహ్లాయతలతో కూడుకొని ఉన్నజీవితాన్ని ప్రారంభిస్తున్నామని ఆత్మారామునికి మాట.. ఇచ్చి భవగత్ సన్నిదిలో నిశ్చయ సంకల్పం చేసుకోవడం జరుగుతుంది.
భోగి రోజు చేసే బొమ్మల కొలువు, ముత్తైదువులతో పేరంటం కూడా చేస్తారు. ముఖ్యంగా భోగి పండుగ రోజు పెద్దలు తమ ఇంట్లోని చిన్నారుల తలపై రేగిపళ్ళు పోస్తారు. భోగిపండ్ల కోసం రేగుపండ్లు, చెరుకుగడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణేలు వాడతారు. కొందరు శనగలు కూడా కలుపుతారు. రేగి పళ్లను పిల్లల తల మీద పోదం వల్ల శ్రీమన్నారాయణుడి దివ్య ఆశీస్సులు లభిస్తాయని భావిస్తారు. భోగి పండ్లు పోయడం వలన పిల్లల మీద ఉన్న చెడు దృష్టి తొలగిపోతుంది. తలపై భాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. భోగి పండ్లను పోసి దాని ప్రేరేపితం చేస్తే, పిల్లల్లో జ్ఞానం పెరుగుతుంది. ముందు పిల్లలకు గంధం కుంకుమ పెట్టి కృష్ణుడికి లేదా దేవతలకు ఈ పళ్ళతో సవ్య అపసవ్య దిశలో మూడుసార్లు తిప్పి ఈ పళ్ళతో అభిషేకం చేస్తారు. చుట్టుపక్కల పెద్దలను పిలిచి పిల్లలకు హారతి ఇచ్చి దిష్టి తీస్తారు తల్లి లేదా పెద్దలు చేతిలో నిండా పళ్ళు తీసుకుని పిల్లలు చుట్టూ మూడుసార్లు తిప్పి తలపై పోస్తారు.భోగి అనేది కేవలం పండుగ కాదొ జీవితం కొత్తగా మొదలయ్యే ఒక సందేశం..















## అంగరంగ వైభవంగా

# సామూహిక సంక్రాంతి సంబరాలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి సంబరాలకు వేదికగా నిలిచింది విడవలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా తరలి వచ్చిన తెలుగుదేశం కుటుంబ సభ్యులు నిర్వహించిన సామూహిక సంక్రాంతి సంబరాలలో పల్లె సంస్కృతి, సాంప్రదాయాలు ప్రాణం పోసుకున్నాయి. సంక్రాంతి విశిష్టతను చాటి చెబుతూ గొబ్బెమ్మలు, రంగవల్లులు, గంగిరెద్ల విన్యాసాలు, హరిదాసుల ఆధ్యాత్మిక కీర్తనలు, గాలి పటాలు ఎగరేస్తూ పిల్లల కేరింతలు పల్లె పడుచుల కోలాటం, భోగి మంటలు, పిండి వంటల ఘుమ ఘుమలతో తెలుగు సంస్కృతిని కళ్లకు కట్టినట్టు ప్రదర్శిస్తూ వైభవంగా నిర్వహించిన సంక్రాంతి వేడుకలు చూపరుల హృదయాలు పులకించేలా జరిగాయి. సంబరాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ గోదా రంగనాథస్వామి కళ్యాణ మహెూత్సవం వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం జరిగిన గోపూజ కార్యక్రమంలో పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని కోరుకుంటూ గోమాతకు ప్రత్యేక హారతులు ఇచ్చారు. రంగు రంగుల ముగ్గుల పోటీలు హైస్కూల్ ప్రాంగణాన్ని హరివిల్లుగా మార్చేశాయి. ఈ ముగ్గుల మధ్యలో పెట్టిన గొబ్బెమ్మలు కనువిందు చేశాయి. సంప్రదాయ పద్ధతిలో రోలులో పిండి దంచడం, కొత్త కుండల్లో పొంగలి పొంగించడం చూస్తుంటే తెలుగుసంస్కృతి కళ్లముందు కదలాడింది. అరిసెలు, పిండి వంటల తయారీలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లకు అను గుణంగా కోలాటం గ్రూప్‌తో కలిసి గ్రామస్థులు వేసిన అడుగులు అందరినీ ఆకట్టుకున్నాయి. హరిదాసులకు, గంగిరెద్ల వారికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన, ధాన్యం, వస్త్రాలు కానుకగా అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆకాశంలో రంగు రంగుల గాలిపటాలు ఎగరవేస్తూ యువత కేరింతలు కొట్టగా, తగ్ ఆఫ్ వార్ పోటీలు ఉత్కంఠను రేకె త్తించాయి. ముగ్గుల పోటీల్లో తమ ప్రతిభను చాటుకున్న మహిళలకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బహుమతులను పంపిణీ చేశారు. గ్రామీణ వాతావరణంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ సంక్రాంతి సంబరాలలో హైదరాబాద్ నుంచి వచ్చి కుటుంబ సమేతంగా పాల్గొన్న యువనేత డాక్టర్ అర్జున్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గం, రాష్ట్ర ప్రజానీకానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కోవూరు ప్రజానీకం ఆయురా రోగ్య ఐశ్వర్యాలతో, పాడిపంటల సిరిసంపదలతో తులతూగాలని ఆమె ఆకాంక్షించారు. టెక్నాలజీ యుగంలో ఉన్నా మన సంస్కృతి సాంప్రదాయాలు మరువకూడదని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సూచించారు. మన పండుగల యొక్క విశిష్టత భావి తరాలకు చేరవేసే బాధ్యత మనపై వుందన్నారు. గతంతో పోలిస్తే నేడు యువతలో మార్పు వచ్చిందని పండుగలప్పుడు పల్లెబాట పడుతున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ, వ్యాపారాల రీత్యా నగరాల్లో ఉంటున్నా మట్టి వాసనతో ముడిపడ్డ మన మూలాలు మరువకూడదని పల్లెటూళ్ళ విశిష్టతను ఆమె కొనియాడారు. గ్రామీణ నేపథ్యం వున్న కోవూరు నియోజకవర్గం పాడి పంటలతో వర్ధిల్లుతూ ప్రజలు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, పాడిపంటల సిరి సంపదలతో తులతూగాలని ఆమె ఆకాంక్షించారు. విడవలూరులో జరిగిన సామూహిక సంక్రాంతి సంబరాలలో విశిష్టఅతిధిగా విచ్చేసిన డాక్టర్ అర్జున్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగుతనం ఉట్టి పడుతున్న గ్రామీణ నేపథ్యంలో పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నా రు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 5 మండలాలకు చెందిన నాయకులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సామూహిక సంక్రాంతి సంబరాలు

టెక్నాలజీ యుగంలో వున్నా మన సంస్కృతి సాంప్రదాయాలు మరువ కూడదు

మన పండుగల యొక్క విశిష్టత భావి తరాలకు చేరవేసే బాధ్యత మనపై ఉంది

యువతలో మార్పు వచ్చింది, పండుగలప్పుడు పల్లెబాట పడుతున్నారు.

ఉద్యోగ, వ్యాపారాల రీత్యా నగరాల్లో ఉంటున్నా.. మట్టి వాసనతో ముడిపడ్డ మన మూలాలు మరువకూడదు

కోవూరు ప్రజానీకం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, పాడిపంటల సిరిసంపదలతో తులతూగాలి

ప్రత్యేక అతిథిగా పాల్గొన్న డా॥ అర్జున్ రెడ్డి

విడవలూరులో సామూహిక సంక్రాంతి సంబరాలలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి





# డీటీసీలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చెముడుగుంటలోని జిల్లా ట్రైనింగ్ సెంటర్ నందు ట్రైనింగ్ పోలీస్ కానిస్టేబుల్స్‌తో కలిసి జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ భోగిమంటలు వెలిగించి వేడుకలను ప్రారంభించారు. నిత్యం శిక్షణలతో కనిపించే డిటిసి మైదానం పల్లెటూరి వాతావరణ అని తలపిస్తూ ప్రత్యేకంగా అలంకరించి, అరిసెలు, ఉప్పు చెక్కలు వంటి ప్రత్యేక పిండి వంటకాలతో రుచికరమైన భోజనాన్ని అందించారు. శిక్షణార్ధులకు ఇంటికి దూరంగా ఉన్నామని భావన కలగకుండా సాంప్రదాయ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ పోలీస్ కానిస్టేబుల్స్, మరియు పోలీస్ అధికారులకు పలు ఆటల పోటీలను నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా ఎస్పీ బహుమతులు అందజేశారు. సంక్రాంతి పండుగ ఒక కులానికో, మతానికో పరిమితమైన పండుగ కాదని, ఇది శ్రమజీవులైన రైతుల పండుగగా అందరూ కలిసి ఆనందాన్ని పంచుకునే గొప్ప పర్వదించమని, ఇలాంటి వేడుకలు పోలీస్ సిబ్బందిలో విధి నిర్వహణలో కలిగే ఒత్తిడిని తగ్గించి మానసిక ఉల్లాసం, నూతన ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని అంతేకాకుండా తల్లిదండ్రులు పిల్లలకు సాంప్రదాయ విలువలు, సాంప్రదాయ క్రీడలు నేర్పిస్తూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని ముఖ్యంగా గంగిరెద్దుల ఆటలు, ముత్యాల గొబ్బెమ్మలు,



హరిదాసుల పాటలు, భోగి మంటలు సంక్రాంతి సంబరాలకు ప్రత్యేక ఆకర్షణగా ఇక్కడ నిలిచాయని ఇటువంటి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, డిటిసి ప్రాంగణాన్ని ఆందంగా అలంకరించిన జిల్లా పోలీసు అధికారులు, శిక్షణార్ధులను ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, డిపిటిసి డీఎస్పీ గిరిధర్ రావు, ఎస్‌బి డీఎస్పీ శ్రీనివాసరావు, రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్, డిటిసి సీఐలు, టౌన్, ట్రాఫిక్, రూరల్ సీఐలు ఆర్ఐలు పోలీస్ యూనిట్ డాక్టర్లు, ట్రైనింగ్ సిబ్బంది ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర కీర్తిని చాటిన నారాయణ మెడికల్ కళాశాల



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్ఎస్), ప్రాంతీయ డైరెక్టరేట్- బెంగుళూరు, రాజీవ్‌ంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్సెస్, కర్ణాటక సంయుక్తంగా జాతీయ ఐక్యత శిబిరం 2025-26ను జనవరి 5వ తేది నుండి 11వ తేది వరకు హసన్ మెడికల్ సైన్సెస్, హసన్లో నిర్వహించింది. ఈ ఐక్యత శిబిరంలో రాష్ట్ర కీర్తిని ఘనంగా చాటారని నారాయణ మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ పి.శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ జాతీయ స్థాయి శిబిరానికి డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌కు చెందిన ఆంధ్రప్రదేశ్ కాంటింజెంట్ నుండి 10 మంది ఎన్‌ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారని, ఈ బృందానికి కాంటింజెంట్ లీడర్‌గా నారాయణ మెడికల్ కళాశాల ఎన్‌ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డిఎం కార్తీక్ వ్యవహరించారని, వాలంటీర్‌గా డాక్టర్ దేవిసాత్మిక పాల్గొన్నారన్నారు. ఈ శిబిరంలో యోగా సెషన్లు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారని, ఆంధ్రప్రదేశ్ మొత్తం 5 ప్రదర్శనలు ఇవ్వగా, గంగమ్మ జాతర, మహాభారతం, నృత్య ప్రదర్శనలు ఉత్తమ ప్రదర్శనలుగా నిలిచాయని, ఇందుకుగాను ఆంధ్రప్రదేశ్ కాంటింజెంట్ కు రెండు బ్యాడ్జీలు లభించాయని, అలాగే మహాభారతం నాట్యంలో కృష్ణుడి పాత్రను అద్భుతంగా పోషించినందుకుగాను నారాయణ మెడికల్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కార్తీక్ ప్రత్యేకంగా బ్యాడ్జీ అందుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ వైద్య విద్యా సంస్థల కో-ఆర్డినేటర్ డాక్టర్ బిజు రవీంద్రన్,డాక్టర్లు కార్తీక్,దేవి సాత్మిక, నారాయణ హాస్పిటల్ ఏజీఎం ఎసి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పచ్చావ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పెద్ది రెడ్డిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పచ్చవలక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారులు చిన్న వెంగయ్య, మనుమడు వివేక్ చౌదరి జన విజ్ఞాన వేదిక సహకారంతో రక్త సహాయక శిబిరం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో 75 మంది వ్యక్తులు రక్త శిబిరంలో పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందదాయకం, ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఇతరుల ప్రాణాలు కాపాడేవారు అవుతామని, అన్నారు. ఈ కార్యక్రమం లో 18 సంవత్సరాల బి టెక్ చదివే జంపాల మౌని రక్తం ఇచ్చే వారికీ ఆదర్శం గా నిలిచింది. అలాగే తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు మాట్లాడుతూ మారు మూల గ్రామంలో రక్త శిబిరాలు, సారాయి ఉద్యమాలు పచ్చవ లక్ష్మయ్య ఎంతో సహాయ సహకారాలు అందించారని, లక్ష్మయ్య కుమారులు అమెరికాలో ఉంటూ సొంత ఉరి మీద మమకారంతో తండ్రిగారి పేరు మీద చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసే ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయడం ఆనందమని కొనియాడారు. భవిష్యత్తులో పంచాయతీ పూర్తి సహాయ



సహకారాలు అందిస్తామని లక్ష్మయ్య కుమారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన కంభం విజయరామి రెడ్డి, చంద్ర మధుసూదన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. రక్త దానం చేసిన వారందరికీ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ఇన్చార్జి నాదెళ్ల రాజా, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మిత శ్రీనివాసులు జిల్లా గౌరవ అధ్యక్షులు జిల్లా కార్యదర్శి పి.మాల్యా చలం, మండల అధ్యక్షులు కరిముల్లా, నాదెండ్ల రమనయ్య, వెంకటసుబ్బయ్య, ఆంజనేయులు, మానవతా సేవా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, రావెళ్ల నాగార్జున, లక్ష్మయ్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడాదుస్తులు పంపిణీ

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** కొత్తూరు క్రికెట్ లీగ్ అసోసియేషన్ క్రీడాకారులకు క్రీడా దుస్తులను వైఎస్‌ఆర్సిపి మండల కన్వీనర్ రేవు నూరి శ్రీనివాసులురెడ్డి ట్రావెల్ డాట్ అధినేత రమేష్ రెడ్డిలు క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు మంగళవారం క్రీడాకారులకు క్రీడా మైదానంలో క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రీడాకారులు గెలుపోటములను లెక్కించుకోకుండా సంయమనంతో స్నేహభావంతో క్రీడలను నిర్వహించుకోవాలన్నారు. పోటీలలో గెలుపోటములు సహజమని వాటిని పాజిటివ్గా తీసుకోవడమే గొప్పగుణమన్నారు క్రీడాకారులు ఎంతో స్నేహభావంతో కలిసి మెలిసి ఉండాలని పండుగ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పోటీలు నిర్వహించి మంచి పేరు తేవాలన్నారు.

# ఆస్తిపన్ను వసూలు చేసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు మంగళవారం స్థానిక 6వ డివిజన్ జీనిగలవారి వీధిలో అధికారులతో కలిసి పర్యటించారు. స్థానిక సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కమీషనర్ ఆదేశించారు. అనంతరం స్థానికంగా ఉన్న భవనాలకు సంబంధించి అసెస్మెంట్ డిమాండ్లను, నిర్మాణ అనుమతులను తనిఖీ చేశారు. ఆస్తి పన్ను బకాయి ఉన్న యజమానుల నుంచి కమిషనర్ స్వయంగా పన్నులను వసూలు చేయించి నగరపాలక సంస్థకు జమ చేయించారు. నగరాభివృద్ధికి అవసరమైన పనుల నిర్వహణకు ప్రజలు చెల్లించే పన్నులే కీలక ఆధారమని కమిషనర్ బకాయిదారులకు వివరించారు. డివిజన్ పరిధిలోని ప్రతి ఒక్క భవనాన్ని అసెస్మెంట్ పరిధిలోకి తప్పనిసరిగా తీసుకురావాలని రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానికంగా జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ పరిశీలించి వివిధ సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారి సమద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిన్నబాబు, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 19న నీటి సరఫరా నిలిపివేత : ఎస్ఈ రహమత్ జాని



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని సంగం వద్ద ఉన్న మహమ్మదాపురం 122 ఎంఎల్‌డి ఫిల్ ట్రేషన్ ప్లాంట్ నుండి నెల్లూరు నగరం నుంచి నీటి సరఫరా జరుగుతుందని సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్‌కె రహమత్ జాని తెలిపారు. ఈనెల 19వ తేదీన ఫిల్ట్రేషన్ ప్లాంట్లోని 630 కెవి మోటార్ యొక్క పంపును కొత్త పంపుతో మార్చి ట్రైల్ రన్ చేయవలసిందన్నారు. 19వ తేదీ ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు ఏ మెయిన్‌లోని నెంబర్ 24 ఈ ఎల్ఎస్ఆర్ఎస్, బి మెయిన్స్‌లోని నెంబర్ 22 ఈఎల్ఎస్ఆర్ఎస్, సిమెయిన్స్‌లోని నెంబర్ 21 ఈఎల్ఎస్ఆర్ఎస్‌లు ఈ క్రింది తెల్పబడిన ఈఎల్ఎస్ఆర్ఎస్‌కు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాలకు 19వ తేదీ సాయంత్రం నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు. మరలా 20వ తేదీ ఉదయం నీటి సరఫరా యధావిధిగా జరుగుతుందని ఎస్ఈ తెలిపారు. నీటి సరఫరా నందు అంతరాయం కలుగుతున్నందున నీటిని పొదుపుగా వాడుకోవాలని, నగరపాలక సంస్థకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

**తెలుగువారి సంస్కృతీ**

# సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

- అందరికీ సకల శుభాలు కలగాలి
- రాష్ట్ర ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను రాష్ట్ర ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, రాష్ట్ర ప్రజలకు ఈ సంక్రాంతి సకల శుభాలు అందించాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకుని మంత్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి అన్నదాతలు పాడి పంటలు,బోగ భాగ్యాలు,సిరి సంపదలతో తుల తూగాలని, అందరి కుటుంబాలలో ఆనందం వెల్లి విరియాలని రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్న మంత్రి, ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని, ప్రజలందరిపై, రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, రాష్ట్ర ప్రభుత్వంపై ఆ భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

# జిల్లా పోలీస్ శాఖకు వాహనాలు బహుకరించిన బీద

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీసు శాఖకు రూ.55 లక్షల విలువైన 5 బొలెరో వాహనాలను జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళ వారం బిఎంఆర్ సంస్థల అధినేత రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సమక్షంలో బహుకరిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలి యజేశారు. ఈ వాహనాలను కావలి నియోజకవర్గం లోని అల్లూరు, దగదర్తి, బిట్రగుంట, కావలి రూరల్ పోలీస్ స్టేషన్ మరియు కావలి రూరల్ సర్కిల్ ఆఫీసులకు కేటాయిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. అనంతరం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ.. పోలీస్ శాఖ శాంతిభద్రతలను విజయవంతంగా పరిరక్షిస్తుందని నేరాలు నియంత్రణలో వారి సేవలు అభి నందనీయమని ఆయన కొనియాడారు. సమర్ధవంతంగా విధులు నిర్వహిం చేందుకు మంచి వాహనాల అవసరమని పోలీస్ శాఖకు తన వంతు సహ కారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా బీదా మస్తాన్ రావు తెలియ జేశారు. జిల్లా పోలీసు యంత్రాంగం చేస్తున్న సేవలను గుర్తించి సహకారం అందించినందుకు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావుకి ధన్యవాదాలు



తెలుపుతూ వారి తోడ్పాటుతో జిల్లా ప్రజలకు మరింత వేగంగా ఉత్సాహంగా సేవలందిస్తామని భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, కావలి డిఎస్పి శ్రీధర్, టౌన్ ఇన్‌చార్జ్ డిఎస్పి గిరిధర్ రావు, ఏఆర్డిఎస్పి చంద్రమోహన్, కావలి, ట్రాఫిక్, టౌన్, రూరల్ సబ్ డివిజన్ అధికారులు, ఎస్‌బి సీఐ, ఆ రైలు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి : సీపీఎం నేత డేవిడ్ రాజు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** యువత చెడు అలవాట్లకు బారిన పడకుండా క్రీడలు దోహదపడతాయని సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ ఆటల పోటీలలో క్రికెట్, ఫుట్ బాల్, షటిల్, కబడ్డీ, జక్కా వెంకయ్య క్రీడా ప్రాంగణం గవర్నమెంట్ హై స్కూల్ ఆత్మకూరు పట్టణంలో నిర్వహించడం జరుగుతుంది. ముందుగా డివైఎఫ్ ఆధ్వర్యంలో క్రీడాకారులు మున్సిపల్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి జక్కా వెంకయ్య క్రీడా ప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈ ప్రాంగణాన్ని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కె. డేవిడ్ రాజు రిబ్బను కట్ చేసి ప్రారంభించారు. అనంతరం డివైఎఫ్ఐ జెండాను డివైఎఫ్ఐ నాయకులు పి.జిలాని ఆవిష్కరించారు. డివైఎఫ్ఐ నాయకులు వాగాల శ్రీహరి, పి.శ్రీకాంత్‌లు జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కె.రిచర్డ్, నంద శీను, వ్యవహరించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు జీవి శివప్రసాద్ మాట్లాడుతూ.. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి క్రీడా పోటీలకు విచ్చేసిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. టీవైఎఫ్ఐ విద్యారంగా సమస్యలే కాకుండా మొత్తం వ్యవస్థలో వస్తున్న సమస్యలపై పోరాటం చేసే కార్యక్రమంలో యువత, విద్యార్థుల్లో ఉన్న సుజనాత్మకతను వెలికి తీయడం కోసం వివిధ సందర్భాలలో క్రీడలు నిర్వహిస్తూ ప్రోత్సహిస్తూ ఉన్న పరిస్థితి ఉందన్నారు. అందులో భాగంగా సంక్రాంతి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పి శ్రీనివాసులు, ఉమ్మడి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు సాదిక్ హుస్సేన్, సిపిఎం పార్టీ నాయకులు ఆళ్ల హజరత్తయ్య సిఐటియు నాయకులు మహేష్, ఉదయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఖాదరభాష, పలువురు నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# జనహృదయనేత విక్రమ్‌రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను మంగళవారం వైసిపి నాయకులు, కార్య కర్తలు అత్యంత ఘనంగా కోలాహలంగా నిర్వహించారు. పట్టణ వైసిపి అధ్య క్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ బస్టాండు వద్ద అంబరాన్నంటేలా జన్మదినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా మోతలతో బస్టాండు దద్దరిల్లింది. ఆకాశంలో తారాజువ్వలు రంగులు విరజి మ్ముతూ మిన్నంటాయి. తొలుత వైసిపి నాయకులు విక్రమ్‌రెడ్డి జన్మది నోత్సవ కేక్‌ను అందరి ఆనందోత్సాహాల మధ్య కట్‌చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ వేడుకలతో బస్టాండు కళకళలాడింది. ఈసందర్భంగా జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడుడాక్టర్ ఆదిశేషయ్య పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు. దివంగత మంత్రి మేకపాటి గౌతం రెడ్డి వారసుడుగా రాజకీయాల్లో ప్రవేశించిన మేకపాటి విక్రమ్‌రెడ్డి శాసన సభ్యుడుగా ఎన్నికై అనతికాలంలోనే అశేషప్రజాదరణ పొందారని పేర్కొ న్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో విక్రమ్‌రెడ్డి నిరంతరం ప్రజల్లోనే ఉండేవారని, గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారని, ఆత్మకూరు డెవలప్‌మెంట్‌ఫోరమ్ ఏర్పాటుచేసి అభివృద్ధిపనులకు శ్రీకారం చుట్టారని, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని పలుద పాలుగా జాబ్‌మేళాలు నిర్వహించారని, రైతుల సాగునీటి కోసం స్వంత నిధులు కూడా వెచ్చించారని, నియోజకవర్గంలో ఆయన సమర్థవంతమైన పాత్ర పోషించారని పేర్కొన్నారు. రైతులసమస్యలపట్ల ప్రత్యేకంగా స్పందించి పరిష్కారానికి కృషిచేశారని కూడా వారు పేర్కొన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, అన్నివర్గాల ప్రజలతో విక్రమ్‌రెడ్డి ఎంతో మమేకంగా వ్యవహ రించేవారని, అందరినీ ఆప్యాయంగా పలకరించేవారని, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసేవారని, ఆత్మకూరులో ప్రయాణీకుల సౌకర్యార్థం స్వంత నిధులతో అధునాతన బస్టాండు నిర్మించారని వారు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలో మరింత పట్టుదలగా వ్యవహరించనున్నారని, స్థానిక సంస్థల్లో పట్టుబిగించనున్నారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాదరణతో శాసనసభ్యులుగా ఎన్నికకావడం తథ్యమని డాక్టర్ ఆదిశేషయ్య, ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆయన



ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈసందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మిన్నంటేలా విక్రమ్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, జై విక్రమన్న అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీచైర్‌పర్సన్ అల్లారెడ్డి అనసూయమ్మ, మండల జెడ్పిటిసి సభ్యురాలు, నియోజకవర్గ వైసిపి మహిళా అధ్యక్షురాలు పెమ్మసాని లక్ష్మిప్రసన్న, రాష్ట్ర వైసిపి మున్సిపల్ విభాగం ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, నియోజకవర్గ వైసిపి లీగల్‌సెల్ అధ్యక్షుడు నందా ఓబులేశు, కౌన్సిలర్లు కొండా స్వరూపారాణి, గుడి సంధ్య, నోటి విజయజ్యోతి, చెరుకూరు కామాక్షయ్యనాయుడు(నియోజకవర్గమున్సిపల్ విభాగం అధ్యక్షుడు),వైసిపి రాష్ట్ర ఎస్‌సిసెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, సంగం మండల వైసిపి నాయకుడు కంఠాబత్తిన రఘునాథ్‌రెడ్డి,జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి పులిమి రమేష్‌రెడ్డి, అనంతసాగరం మండల వైసిపి అధ్యక్షుడు బిజివేముల పిచ్చిరెడ్డి, పట్టణక్రిస్టియన్ మైనారిటీసెల్ అధ్యక్షుడు నందవరం ప్రసాద్, వైసిపి నాయకుడు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు అంద్రా సుబ్బారెడ్డి, పట్టణ మహిళావిభాగం అధ్యక్షురాలు కల్పనారెడ్డి, వైసిపి నాయకులు తోడేటి సుబ్రహ్మణ్యం, ఇందూరు సురేంద్రరెడ్డి, బత్తిన నారాయణరెడ్డి, పాలేటి వెంగళరెడ్డి, కొండా చిన వెంకటేశ్వర్లు, కొప్పోలు వెంకటేశ్వర్లు, పట్టణ మైనారిటీసెల్ అధ్యక్షుడు మీరామొహిద్దీన్, పట్టణ బిసిసెల్ అధ్యక్షుడు సురేష్‌యాదవ్, నాయకులు మస్తాన్‌వలీ, రహీమ్, శ్రీనివాసులునాయుడు, బాలచెన్నయ్య, కొండలరావు, నోయల్ శ్రీకాంత్, బ్రహ్మనాయుడు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బొమ్మిరెడ్డి తారక్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణం, నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన ప్రజలకు పట్టణానికి చెందిన యువనేత, రాజకీయధ్రువతార, బిఎస్ఆర్ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. అన్నివర్గాల ప్రజలు, అన్నిశాఖల అధికారులు తదితరులందరికీ ఆయన భోగి,సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. హిందువులకు అత్యంత ప్రాధాన్యత కలిగిన సంక్రాంతి పండుగను అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని తారక్‌నాథ్‌రెడ్డి కోరారు. ఈనూతన సంవత్సరంలో అందరూ పాడిపంటలతో, సుఖశాం తులతో, సహోదరత్వంతో ఉండాలని, వారి ఉద్యోగాల్లో, వృత్తుల్లో మరింతగా రాణించాలని తారక్‌నాథ్‌రెడ్డి ఆకాంక్షించారు.

## పండుగ వాతావరణంలో ముగ్గుల పోటీలు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని సిరి గార్డెన్ ఆంజనీ శ్రీకా రంలో శ్రేయ రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మహిళల కు ముగ్గుల పోటీలను నిర్వహించారు. సుమారు 900 మందికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొని రంగవల్లులను తీర్చిదిద్దారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నెల్లూరు ఆర్డీవో అనూష లు పాల్గొని తమ సందేశాన్ని అందజేశారు. ఏ, బీ, సీ మూడు బ్లాకులకు సంబంధించి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలు పొందిన వారికి మూడు బ్లాకులకు సంబంధించి ముగ్గురికి ప్రథమ బహుమతిగా లక్ష రూపాయలు చొప్పున 3 లక్షలు, రెండవ బహుమతిగా 50,000 లెక్కన మూడు బ్లాకులకు ముగ్గురికి 150,000 రూపాయలు, తృతీయ బహుమతిగా 25,000 రూపాయలు చొప్పున ముగ్గురికి 75 వేల రూపాయల బహుమతులను అందజేశారు. అలాగే కన్సలేషన్ బహుమ తులుగా మొత్తం 20 మందికి లక్ష రూపాయలను అందజేశారు. నెల్లూరు జిల్లాలో ఎంత పెద్ద ఎత్తున నగదు బహుమతులను అందజేయటం ఇదే ప్రథమం. ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతిని జయ, విజయలక్ష్మి, పవన్‌లు గెలుపొందారు. వారికి శ్రేయ రియల్ ఎస్టేట్ సంస్థ అధినేత బాబు అగస్టస్ అభినందనలు తెలిపిన బహుమతులను అందజేశారు. పెద్ద ఎత్తున మహిళలు ఈ పోటీలలో పాల్గొనడంతో ఆంజనీ శ్రీకరంలో పండగ వాతావరణం నెలకొంది.

## మర్రిపాడులో మేకపాటి జన్మదిన వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడులో ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేక పాటి విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసీపీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కేకును కట్ చేసి విక్రమ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. రాబోయే 2029 ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి రావడం ఖాయ మని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రిగా మేకపాటి విక్రమ్ రెడ్డి ఉండడం ఖాయమని అన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం వలన రాష్ట్ర ప్రజలు ఇసుగెత్తిపోయి ఉన్నారన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ చిన్ను వెంకటేశ్వర్‌రెడ్డి, వైసీపీ నాయకులు గోపాల్‌రెడ్డి, చంద్ర నారాయణస్వామి, ఉర్లగంటి శ్రీనివాసులురెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఏపిలగుంట ఎంపీటీసీ హజరత్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువులకు రేడియం బెల్టులు పంపిణీ

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రహదారులపై పశువుల వలన రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతుండడంతో సాహో ఫౌండేషన్ స్పందించి పశువులకు రేడియం బెల్టులను మంగళవారం అందజేశారు. మొదటగా పడమటి నాయుడుపల్లి గ్రామంలోని పశువులకు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు చేతుల మీదుగా ధరింప చేయడం జరిగింది. ఈ సందర్భంగా సాహో ఫౌండేషన్ వ్యవస్థాపకులు నిష్ బిట్ సాఫ్ట్ వేర్ కంపెనీ అధినేత పడవల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా ప్రమాదాలను అరికట్టడం కోసం పశువులకి రేడియం బెల్టులను పైలెట్ ప్రాజెక్టుగా మొదట పడమటినాయుడుపల్లి గ్రామంలో మొదలుపెట్టామని, దీనిని రాబోయే రోజుల్లో మండలమంతా విస్తరించడానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సాహో ఫౌండేషన్ సభ్యులు కర్యావుల రమణయ్య, కలిశెట్టి రాజేంద్రకుమార్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యదర్శి అందుబాటులో ఉండాలి : కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా రెవెన్యూ సిబ్బందితో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి పరిపాలన కార్యదర్శి వారి వారి సచివాలయ పరిధిలో ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవిన్యూ వసూళ్లలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అలాగే వారి వారి సచివాలయ పరిధిలోని ప్రతి భవనము, అపార్ట్మెంట్లు, వ్యాపార వాణిజ్య భవనములు, టాక్స్ పరిధిలోకి తీసుకురావాలని, రూపాయలు 10,000 పైన ఆస్తి పన్ను బకాయి ఉన్న భవన యజమానితో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా వసూళ్లకు స్వయముగా తిరుగుతున్నానని తెలియజేశారు. టి.పి.ఆర్.ఓ వాసు బాబు మాట్లాడుతూ రెవెన్యూ వసూళ్లపై ప్రతి కార్యదర్శి నిర్దేశించిన లక్ష్యాలు వసూళ్లు జరిగేలా చర్యలు



తీసుకోవాలని రెవిన్యూ సిబ్బందిని ఉద్దేశించి ఆదేశించారు. అదనపు కమిషనర్ హిమబిందు మాట్లాడుతూ.. ఈ కేవైసీ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ ఆఫీసర్లు సమద్, శ్రీనివాసులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మన్నెమాల జన్మదిన వేడుకల ముందు రోజు అపశృతి

- శోకసముద్రంలో రమేష్ కుటుంబం
- భార్య ఫిర్యాదు
- రూరల్ పోలీసులు ప్రమాదశాత్తు చనిపోయినట్లు కేసు నమోదు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా స్థానిక కావలి పట్టణంలో వారు నివాసముంటున్న అపార్ట్మెంట్‌కి పెయింటింగ్ వేస్తున్న తరుణంలో రమేష్ అనే వ్యక్తి తను రెండో అంతస్తుకు వచ్చే సమయానికి ఏమి జరిగిందో ఏమో తెలియదు కానీ ప్రమాద శాత్తు కింద కింద పడడం జరిగింది. అయితే హుటాహుటిన వైద్యశాలకు తరలించడం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలిస్తుండగా మార్గం మధ్యలో చనిపోయినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే కావలి పట్టణంలో ఈ విషయం సంచలనంగా మారి అక్కడక్కడ జోరుగా ప్రచారం జరుగుతుంది. కావులు ఏఎంసీ చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఈ ప్రమాదం జరిగి చనిపోవడంతో పుట్టినరోజు వేడుకలు కూడా జరగకుండా విరమించుకున్నట్లు సమాచారం. కావలి పట్టణంలో వైసిపిలో ఎమ్మెల్యేగా పిలవబడుతున్న సుకుమార్ రెడ్డి చనిపోయిన రమేష్ గృహానికి వెళ్లి పరామర్శించి ధైర్యంగా ఉండండి నేను అండగా ఉంటానని కుటుంబానికి భరోసా కల్పించారు. అనంతరం వారి రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పనిచేయుచున్న ఒక వ్యక్తి ద్వారా 10లక్షల రూపాయలు వారి కుటుంబానికి అందించడం జరిగింది. అయితే పది లక్షల రూపాయలతో ఒక నిండు ప్రాణాలు కొనగలరా.. అనే ప్రశ్న ప్రజల్లో ఉన్నది. మాజీ ఏఎంసీ చైర్మన్ మరి పలుకుబడి ఉన్న వ్యక్తి కాబట్టి ఆ కుటుంబం శోకసముద్రంలో ఉన్నప్పటికీ తన కుటుంబానికి అందించిన ఆర్థిక సహాయని బట్టి మౌనంగా ఉన్నట్లు సమాచారం. ఏదిఏమైనాప్పటికీ కావలి పట్టణంలో ఒక చర్చ అయితే కొనసాగుతుంది. ఒక నిండు ప్రాణం ఖరీదు 10లా..? అనే విషయాన్ని కావలి పట్టణంలోని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. అదే ఉన్నత కుటుంబంలో వారి జన్మదిన వేడుకలకు అలంకరణ పనులకు ఇలా చనిపోతే ఏం చేస్తారో అనే ప్రశ్న ప్రజల్లో మొదలైనట్లు సమాచారం. చనిపోయిన రమేష్‌కి భార్య 4 నెలల పసిపాప ఉన్నారు.

## క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసేందుకు ముఖ్య అతిథులుగా జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ కొట్టే వెంకటేశ్వర్లు, టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు, జడ్పిటిసి రావిళ్ల నాగేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, మండల వైస్ ఎంపీపీ దేవనబోయిన మధు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుంచి 33 టీములు హాజరు కావడం ఎంతో గొప్ప విషయం అన్నారు. వీటి ఏర్పాట్లను దగ్గరుండి చూసుకున్నటువంటి టిడిపి, జనసేన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం భోగ్యంవారిపల్లికి చెందిన భగత్సింగ్ టీం విజయం సాధించింది వారికి మొదటి బహుమతిగా జనసేన అధ్యక్షులు పటాన్ రసూల్ 25 వేల రూపాయలు టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, జనసేన ఇన్చార్జి కొట్టే వెంకటేశ్వర్లు వారికి అందజేశారు. అదేవిధంగా వసీం లెవెల్స్ టీం రన్నర్స్ గా నిలిచారు వారికి 15 వేల రూపాయల జనసేన నాయకులు గురు ప్రసాద్ దాతగా అందజేశారు. నాగులారం టీంకు మూడవ బహుమతిగా సొసైటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు 10వేల రూపాయలు దాతగా



అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కు టిడిపి మండల కన్వీనర్ మధుసూదన్ రావు 5000 దాతగా అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కింద జడ్పిటిసి రావిళ్ల నాగేంద్ర 5000 రూపాయలు దాతగా అందజేశారు. గెలుపొందిన విజేతలకు ట్రోఫీలను టిడిపి నాయకులు గోళ్ళ మధు దాతగా అందజేశారు. ఈ టోర్నమెంట్ నిర్వహించేందుకు సహాయ సహకారాలు అందించినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని జనసేన అధ్యక్షులు పఠాన్ రసూల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చంద్రా వెంకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు పొద మాధవరావు, కొత్తులూరి మహదేవ, గుర్రం కొండలరావు, ఎస్కే ఎం.రాయుడు, నూతలపాటి వెంకట నారాయణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు శుభాకాంక్షలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండల ప్రజానీకానికి అధికారులకు శ్రేయోభిలాషులకు ప్రజాప్రతినిధులకు తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు మండల తెలుగుదేశం కన్వీనర్ గూడా నర్సారెడ్డి తెలిపారు. ఈ సంక్రాంతి ప్రజలందరికీ సుఖసంతోషాలను ఆయురారోగ్యాలను ఐశ్వర్యాలను ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు నూతన సంవత్సరంలో మండల ప్రజలు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరారు సంక్రాంతి పండుగ మూడు రోజుల సమ్మిళితమైన పండుగని ఈ మూడు పండుగలు మానవ జీవితంలో ఎన్నో మలుపులు కలిగిస్తాయని ఆ మలుపులు మన జీవితానికి సుఖమయం కలిగించే విధంగా ఉండాలని ఆకాంక్షించారు.

## మండల ప్రజలకు శుభాకాంక్షలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల ప్రజానీకానికి సంక్రాంతి పర్వదిన పురస్కరించుకొని మండల టీడీపీ ముస్లిం మైనార్టీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే రఫీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి ప్రజలందరికీ సుఖసంతోషాలను ఆయురారోగ్యాలను ఐశ్వర్యాలను ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు నూతన సంవత్సరంలో మండల ప్రజలు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరారు సంక్రాంతి పండుగ మూడు రోజుల సమ్మిళితమైన పండుగని ఈ మూడు పండుగలు మానవ జీవితంలో ఎన్నో మలుపులు కలిగిస్తాయని ఆ మలుపులు మన జీవితానికి సుఖమయం కలిగించే విధంగా ఉండాలని ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు : కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ హిమాన్షు శుక్ల హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు మరియు ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాలు, శాంతి నింపాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆకాంక్షించారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములుగా నిలవాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లుచ జిల్లా ప్రజలందరికీ జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు అన్ని వర్గాలకు అందుతూ, ప్రజలందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త ఉత్సాహం, ఆనందం తీసుకురావాలని కోరారు.

## బిఆర్ అంబేద్కర్ క్యాలెండర్‌ని ఆవిష్కరణ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో మంగళవారం దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో కేలండర్ ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ అనంతరం సమితి సభ్యులతో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పోషించిన పాత్ర చరిత్రలో మరపురానిదని తెలిపారు. అనంతరం దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ.. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను రాజ్యాంగ నిర్మాణంలో తను అనుసరించిన పద్ధతులను క్షుణ్ణంగా వివరించారు. ఈరోజు వారి పుణ్యమా అని అణగారిన వర్గాల వారు విలాసవంతమైన భవనాల్లో నివసిస్తున్నారంటే అంబేద్కర్ యొక్క పుణ్యమని వారు తెలిపారు. అంబేద్కర్ తన బిడ్డలను పణంగా పెట్టి రక్తార్పణ తో పోరాటం చేసి ఆనాటి పాలకులను ఎదిరించి రిజర్వేషన్లు తెచ్చి దళితుల ను గిరిజనులను ఉన్నత స్థితిలో ఉండాలని వారు కోరారు. రానున్న తరాల్లో తను చేసిన సేవలను దేశానికి దళితులు, గిరిజనులు మరవనున్నట్లు వారు తెలిపారు. ఆయన మార్గంలో ఆయన స్ఫూర్తితో ముందుకు పోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం సిపిఐ నాయకులు నాగరాజు పి.తిరుమలేష్, తిరుపతి, రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో సంక్రాంతి సంబరాలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ప్రాజెక్ట్ పరిధిలోని నవాబ్ పేట సెక్టార్ నందు నజీర్ తోట అంగన్వాడీ కేంద్రాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా నెల్లూరు సీడీపీఓ టి.అరుణ పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా పిల్లలకి సంక్రాంతి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం అంగన్వాడి కేంద్రం పరిధిలోని ముగ్గులు పోటీలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పిల్లలతో కలిసి భోగి మంటలు వేసి భోగి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ వి.శకుంతల మరియు అంగన్వాడీ కార్యకర్తలు సిహెచ్ ఉమామహేశ్వరి, బి.రజిని, కే.సుదర్శన, జి.సునీత, టి.గోపమ్మ, వై.మౌనిక, ఎం.అనూష, బి.రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మాటికీ రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డే..

- వైసీపీ ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం : ఎమ్మెల్యే సోమిరెడ్డి
- కండలేరు డ్యాంను సందర్శించిన టీడీపీ ప్రజా ప్రతినిధులు
- రాజకీయ లబ్ధి కోసమే తప్పుడు సమాచారం ప్రచారం
- మీడియా సమావేశంలో ఆసక్తికర అంశాలు వెల్లడి



**రాపూరు/పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రముఖ జలాశయం కండలేరును మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా సందర్శించారు. ముందుగా వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో కండలేరు జలాశయంను సందర్శించి పరిశీలించారు. ప్రజలకు రాయలసీమ ఎత్తిపోతల పథకం రద్దు అయిందని వైసీపీ చేస్తున్న ఆరోపణలపై వాస్తవాలను వివరించేందుకు కండలేరుకు విచ్చేసిన జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులకు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. అనంతరం కండలేరు జలాశయం అతిథిగృహంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ సభ్యులు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లాలో తన ఉనికిని కాపాడుకునేందుకు ప్రజలకు అవాస్తవాలతో కూడిన ప్రచారాన్ని చేస్తుందని ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రద్దు అయిందని ఉద్దేశపూర్వ కంగానే రాజకీయ లబ్ధి ప్రయోజనం పొందేందుకు వైసీపీ ప్రయత్నిస్తుందని వారి ఆరోపణలు ఎటువంటి వాస్తవం లేదని నేడు అన్ని వాస్తవాలతో కూడిన వివరాలను ప్రజలకు తెలియజేసేందుకు ప్రముఖ జలాశయమైన కండలేరు సందర్శించి పరిశీలించడం జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చెప్పారు. రాపూరు మండలంలోని ప్రముఖ మట్టికట్ట జలాశయం కండలేరును వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాకు చెందిన అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల బృందం సందర్శించి పరిశీలించింది. అనంతరం కండలేరు జలాశయం అతిథిగృహంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లాలో తన ఉనికిని కాపాడుకునేందుకు ప్రజలకు అవాస్తవాలతో కూడిన ప్రచారాన్ని చేస్తుందని ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రద్దు అయిందని ఉద్దేశపూర్వ కంగానే రాజకీయ లబ్ధి ప్రయోజనం పొందేందుకు వైసీపీ ప్రయత్నిస్తుందని వారి ఆరోపణలు ఎటువంటి వాస్తవంలేదని నేడు అన్ని వాస్తవాలతో కూడిన వివరాలను ప్రజలకు తెలియజేసేందుకు ప్రముఖ జలాశయమైన కండలేరు సందర్శించి పరిశీలించడం జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చెప్పారు. ముందుగా పార్టీ ప్రజా ప్రతినిధుల బృందం కూటమి నాయకులు సంయుక్తంగా వైసీపీ నాయకులు చేస్తున్న అవాస్తవాల దిష్టి కండలేరు జలాశయంకు తొలిగిపోవాలని, రాష్ట్రంలో కండలేరు జలాశయం తోపాటు రాష్ట్రంలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులన్ని నీరుతో నిండుగా కళకళలాడుతూ అన్నదాతల అభివృద్ధికి దోహదపడాలని గుమ్మడికాయతో దిష్టి చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి పార్టీ నాయకులతో కలిసి కండలేరు అతిథి గృహంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో పొందుపరిచిన పలు ఇరిగేషన్ ప్రాజెక్టులు అంశాలను, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సంబంధించిన అంశాలను మీడియాకు అంశాలవారీగా సమగ్రంగా వివరించారు. అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు తీరని ద్రోహం చేసింది వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఆనాటి ముఖ్యమంత్రి, దివంగత నాయకులు నందమూరి తారక రామారావు, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు జల ప్రదాతలుగా చరిత్రలో నిలిచిపోయారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రాపూరు మండలంలోని ప్రముఖ జలాశయం కండలేరును మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధుల బృందం సంయుక్తంగా సందర్శించారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ రామకృష్ణ, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, గూడూరు ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, జనసేన జిల్లా నాయకులు కిషోర్ గురుకుల వెంకటగిరి నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జ్ ఎస్ఎస్ నాయుడు తదితరులు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కనీస వేతనాల అంచనాల కమిటీ చైర్మన్ పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, నెల్లూరు జిల్లా బిజెపి అధ్యక్షులు పి.వంశీధర్ రెడ్డి, జనసేన వీర మహిళ కొండాపురం కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

# రాపూరు టీడీపీలో వర్గపోరు

- ఎమ్మెల్యే వర్గానిదే పెత్తనం
- ప్రాధాన్యత లేని చెన్ను వర్గం
- కార్యక్రమానికి దూరంగా చెన్ను వర్గం
- కండలేరులో బట్టబయలైన ఆధిపత్యపోరు



**రాపూర, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అవాస్తవాల ఆరోపణలకు కౌంటర్ ఇచ్చే నేపథ్యంలో మంగళవారం రాపూరు మండలంలోని ప్రముఖ జలాశయమైన కండలేరును సందర్శించేందుకు విచ్చేసిన జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధుల బృందం కార్యక్రమంలో అంతా ఎమ్మెల్యే వర్గానిదే పెత్తనంగా కనిపించింది. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి చెన్ను వర్గానికి దక్కినప్పటికీ ఇటీవల కాలంలో పార్టీ పరంగా, ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలలో కూడా చెన్ను వర్గానికి సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదనేది మంగళవారం కండలేరు జలాశయంలో పర్యటించిన అధికార పార్టీ ప్రజాప్రతినిధుల కార్యక్రమంలో బట్టబయలైంది. కండలేరు జలాశయంలో పర్యటించిన టీడీపీ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కోరుగొండ్ల రామకృష్ణ జిల్లా పార్టీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర యాదవ్, గూడూరు ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్, సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ, తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, జిల్లా బిజెపి అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, జిల్లా జనసేన నాయకులు గునుకుల కిషోర్ తదితర ముఖ్య నాయకులు అందరూ సంయుక్తంగా పర్యటించిన నేపథ్యంలో మండల పార్టీ అధ్యక్షుడిగా ఉన్న దివంగత మాజీ ఎంపీపీ చెన్ను బాలకృష్ణారెడ్డి చెన్ను అశోక్ రెడ్డికి తగిన ప్రాధాన్యత అనేది ఎక్కడ కనిపించడం లేదని ఆ వర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమాలలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెత్తనంగా కనిపించింది ఈ నేపథ్యంలోనే పెంచలకోన దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ అధ్యక్షులు చెన్ను తిరుపాల్ రెడ్డి పై కార్యక్రమానికి దూరంగా ఉన్నట్లు సమాచారం. రాపూరు మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపడంపై నిరసిస్తూ రాపూరు మండలం ప్రజలు జేఏసీగా ఏర్పడి రాపూర్ను నెల్లూరులోనే ఉంచాలని దీక్ష చేసిన చేసినప్పటి నుండి చివరివరకు చెన్ను వర్గం ఆ కార్యక్రమానికి వెన్నుదన్నుగా నిలిచింది. ఈ నేపథ్యంలో నెల్లూరు వద్దు తిరుపతి ముద్దు అనే కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వర్గం నాయకులు కార్యకర్తలు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని తెలియపరిచిన విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంలోనే ఇది వర్గాల మధ్య ఆధిపత్య పోరు బహిర్గతమైంది. చివరికి ప్రభుత్వ నిర్ణయం జేఏసీకి అనుకూలంగా వెలువైన నేపథ్యంలో ఎమ్మెల్యే రాపురుకు వచ్చిన సందర్భంగా మరోసారి ఇరు వర్గాలు ఆధిపత్యం ప్రదర్శించాయి. దీక్షా వేదిక వద్ద కొందరు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నాయకత్వం వర్ధిల్లాలి, జిందాబాద్ ఎమ్మెల్యే కురుగొండ్ల అంటే మరికొందరు చెన్ను తిరుపాల్ రెడ్డి వర్గం వర్ధిల్లాలి, చెన్ను అశోక్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి జోహార్ చెన్ను బాలకృష్ణారెడ్డి అంటూ నినాదాలు చేశారు. అప్పటి వరకు అధికార పార్టీలో నిగురుగప్పిన నీరులా ఉన్న ఆదిపత్యా వర్గపోరు ఒక్కసారిగా నిప్పు రాసుకున్నట్లు బయటపడింది. ఆదిపత్య పోరు నేపద్యంలో ఈనెల మూడవ తేదీ జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఈ వర్గాల నాయకులు హాజరు కాలేదు. మరో నాలుగు నెలల సమయంలో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ వర్గపోరుతో ఎన్నికలకు వెళితే అధికార పార్టీ పట్టు నిలబెట్టుకుంటుందా అనేది ప్రశ్నార్థకంగా మారిందని చెప్పవచ్చు.

## సంక్రాంతి సంబరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ములాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం నందు దేవదాయ ధర్మదాయ శాఖ ధార్మిక సంస్థ నందు కార్యనిర్వాహణాధికారి ఆధ్వర్యంలోదదేవస్థానం ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మంగళవారం సాయంత్రం విద్యార్థులచే వివిధ రకముల అమ్మవార్ల వేషాధారణాల యొక్క రూపములలో దర్శనమివ్వడమైనది. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, అర్చకులు పాల్గొని ఈ కార్యక్రమంను అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని కార్యనిర్వహణాధికారి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

## నెల్లూరు నగర డిఎస్పీగా దీక్ష



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర డిఎస్పీగా ఐపిఎస్‌కు చెందిన దీక్షను ప్రభుత్వం నియమిస్తున్నట్లు మంగళవారం ఉత్తర్వులు జరిచేసింది. 2021 బ్యాచ్‌కు చెందిన ఈమె గ్రేహౌండ్స్‌లో పనిచేస్తున్నారు. నగర డిఎస్పీగా ఉన్న సింధుప్రియ సెలవుపై వెళ్లిన విషయం తెలిసిందే. ఆమెను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేసుకోమని ప్రభుత్వం ఉత్తర్వలు జరిచేసింది. ఆమె స్థానంలో ఐపిఎస్‌కు చెందిన దీక్షను నెల్లూరు నగర డిఎస్పీగా ప్రభుత్వం నియమించింది. ఆమె త్వరలో నగర డిఎస్పీగా భాద్యతలు స్వీకరించనున్నారు.

## వైసీపీ నాయకురాలు పూజిత రెడ్డికి సన్మానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ పూజిత రెడ్డికి మంగళవారం సన్మానం జరిగింది. మండల వైకాపా మహిళా నాయకురాలు లతారెడ్డి ఈ సన్మానం చేశారు. సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె వెంట మహిళా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వైభవంగా సంక్రాంతి, భోగి తోట ఉత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం, రంగనాయకులపేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు ఉదయం శ్రీ ఆండాళ్ అమ్మవారు నవాబ్ పేట బుజ్జమ్మ తోట వరకు భోగి తోట ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. తదుపరి 2026 సంక్రాంతి సంబరాలలో భాగంగా 'మన సంస్కృతి సాంప్రదాయం' ప్రతిబింబించే విధంగా మధ్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు దేవస్థాన కల్యాణ మండపం నందు ముగ్గుల పోటీలు నిర్వహించబడింది. అనంతరం భక్తులు, సిబ్బందితో దేవస్థానము వద్ద భోగి మంటలు వేయడం జరిగినది. ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మర్రిపాడులో కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మర్రిపాడులో మెగా కబడ్డీ టోర్నమెంట్ కార్యక్రమం మంగళవారం ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు జిల్లా గ్రంథలయం సంస్థ చైర్మన్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకపాటి శాంతికుమారి, బిజెపి ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి, ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తురకా ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు మల్లవరపు అశోక్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయగిరి మాజీ శాసన సభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ మేకపాటి శాంతి కుమారి మాట్లాడుతూ.. ఈ ప్రాంత యువతకు మా సహకారం ఎల్లప్పుడు ఉంటుందని, ఆంధ్ర విద్యార్థి సంఘం (ఆూఏూ) ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ ప్రాంత యువతకు మా సహకారం ఎప్పుడూ ఉంటుందని, స్నేహపూర్వకంగా, సంతోషంగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా క్రికెట్ అన్నదమ్ముల లాగా పోటీ పడాలని గెలుపు ఓటములు సహజమని, బరిలో దిగడం ప్రాధాన్యత అని క్రీడారంగంలో



ఉత్సాహవంతులుగా ఉన్నటువంటి ఈ ప్రాంత యువతకి మా సహకారం అందిస్తామని క్రీడల్లో మంచిగా రాణించాలని మేకపాటి దంపతులు కోరారు. అందుకోసమే మంచి ప్రైజ్ మనీ కూడా పెట్టామని రాబోయే రోజుల్లో ఇంకా పెద్ద ఎత్తున క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విద్యార్థి సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షుడు మహంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెరుకూరి కాజా, విద్యార్థి నాయకులు వినయ్, భరత్ రెడ్డి,చందు, సన్నీ,బెన్నీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంచి సేవలను పరిశీలించిన ఎన్‌ఆర్‌ఐలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో నిత్యాన్నదాత, శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి చేస్తున్న సామాజికసేవలను సోమవారం ప్రవాస భారతీయులు పరిశీలించారు. మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లికి చెందిన విద్యాప్రదాత, ప్రవాసభారతీయుడు రామిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పడమటినాయుడుపల్లికి చెందిన నిష్‌బిట్ సాఫ్ట్‌వేర్‌కంపెనీ అధినేత సాహెూఫౌండేషన్ వ్యవస్థాపకులు పడచలనాగేశ్వరరావులు ఆత్మకూరుకు విచ్చేసి స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో పరమేశ్వరరెడ్డి అమలు చేస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిశితంగా పరిశీలించారు. నాలుగేళ్ళుగా ఈ హాస్పిటల్‌లో రోజుకు 7నుండి8వందలమందికి అత్యంత నాణ్యమైన అన్ని కూరలతో భోజనసౌకర్యం కల్పిస్తున్న విషయం, అందుకుగాను 65లక్షల రూపాయలతో భవనం నిర్మించడం, వృద్ధులు, చిన్నారులకోసం ఒక డైనింగ్‌హాల్ కూడా ఏర్పాటు చేయడం, మృతుల కుటుంబాలకు అంత్యక్రియలకోసం 10వేల రూపాయలవంతున అందజేయడం, ఒక కైలాసరధాన్ని, నాలుగు శీతలశవపేటికలను సమకూర్చడం, విద్యార్థులకు పారితోషికాలు, వారికి రవాణాసౌకర్యం కల్పించడం తదితర సామాజికసేవాకార్యక్రమాలను ట్రస్ట్ ఆధ్వర్యంలో కంచిపరమేశ్వరరెడ్డి పెద్దఎత్తున నిర్వహిస్తున్న పరిస్థితిని గుర్తించిన రామిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పడచల నాగేశ్వరరావులు విచ్చేసి హాస్పిటల్‌లో భోజనాలను, ఏర్పాట్లను నిశితంగా పరిశీలించి అత్యంత సంతృప్తి వ్యక్తంచేశారు. సేవల వివరాలను దాత కంచిపరమేశ్వరరెడ్డి వారికి వివరించగా ఇంతపెద్దఎత్తున నిర్వహించడం సామాన్యమైన విషయం కాదని, అందరి సహకారంతో నిర్వహిస్తూ అన్నివర్గాల ప్రజలకు సేవలందించడం అబినందనీయమని వారు కంచి సేవలను ప్రశంశించారు. ఈసందర్భంగా కంచిపరమేశ్వరరెడ్డి సేవలను పరిశీలించేందుకు విచ్చేసిన రామిరెడ్డి శ్రీనివాసులురెడ్డిని, పడచల నాగేశ్వరరావులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, సహకారమందించేవారు కె.వి.శేషారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, అచ్చోలు నారశింహారెడ్డి, వెలిశెట్టి నారాయణరావు, ఏ.గోవిందరెడ్డి, కొల్లా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కలిశెట్టి రవీంద్రకుమార్, కలిశెట్టి రాజేంద్రకుమార్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే 'మేకపాటి' జన్మదిన వేడుకలు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్‌పేట లోని బస్టాండ్ సెంటర్‌లో మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి ముద్దుబిడ్డ, దివంగత మంత్రి, కీర్తిశేషులు, స్వర్గీయ మేకపాటి గౌతమ్ రెడ్డి సోదరులు,ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను మండల వైఎస్‌ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఏఎస్ పేట మండల వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి, ఏఎస్ పేట మండల జడ్పిటిసి సభ్యురాలు పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ సూచనల మేరకు, నెల్లూరు జిల్లా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పులిమి వెంకట రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్ పేట బస్టాండ్ సెంటర్ నందు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు భారీగా బాణసంచా కాల్చి తమ అభిమాన నాయకుడికి సంతోషంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దివంగత డాక్టర్ వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి జన్మదినోత్సవ కేకును కట్ చేసి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక ఆకర్షణగా వున్న ఫ్లకార్డులను యువకులు చేతపట్టి తమ అభిమాన నాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపడం



ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది కేక్‌ను వైఎస్‌ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్‌ఆర్సిపి మైనారిటీ అధ్యక్షులు మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందానీ భాష మండల వైసీపీ నాయకులు ఏ కోటిరెడ్డి కాటూరు జనార్దన్ రెడ్డి అయిత వెంకటేశ్వర్లు జకీర్ వెంకటేశ్వర్ల రెడ్డి షేక్ రియాజ్ అహ్మద్, మోదీనా తిరుపతి రెడ్డి ఖాదర్ మండలంలోని, అన్నీ గ్రామ పంచాయతీల వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# నేడు గోదాదేవి అమ్మవారు కళ్యాణం

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన వరికుంటపాడు జాతీయ రహదారి పక్కనే వెలసి ఉన్నటువంటి శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుప్పావై శ్రీ వ్రతం పూర్తయిన సందర్భంగా 30వ రోజు బుధవారం శ్రీ గోదాదేవి అమ్మవారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ, అమ్మాజీ దంపతులు తెలిపారు. కళ్యాణం అనంతరం తల్లిదండ్రులు తెచ్చుకున్న భోగి పండ్లను వారి పిల్లలకు పోసే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కళ్యాణం నిర్వహిస్తున్న దాతలు పెండ్యాల వెంకటనారాయణ, రాజ్యలక్ష్మి దంపతుల మనవరాలు పెండ్యాల అవని పుట్టినరోజు సందర్భంగా గోదాదేవి కళ్యాణం నిర్వహించడం జరుగుతుంది. ఈ కళ్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కూడా వారి ఆధ్వర్యంలోనే జరుగును కనుక భక్తులందరూ గోదా కళ్యాణం లో పాల్గొని అమ్మవారి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.

## సోమిరెడ్డి చేతుల మీదుగా పెట్రోల్ బంకు ప్రారంభం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఇనుకుర్తి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును మంగళవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కనీస వేతన సలహా బోర్డు చైర్మన్ పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షురాలు పనబాక లక్ష్మితో కలిసి ప్రారంభోత్సవం చేశారు. పెట్రోల్ బంకు ప్రారంభోత్సవానికి విచ్చేసిన సోమిరెడ్డికి గ్రామ నాయకులు, ఏఎంసి డైరెక్టర్ అక్కెం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వాహకులు సోమిరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. పెట్రోల్ బంకు వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు, పీఏసీఎస్ డైరెక్టర్ కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, ఇనుకుర్తి సర్పంచ్ పెదమల్లు శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పర్వదినమును పురస్కరించుకుని మండల పరిషత్‌అధ్యక్షులు వనిపెంట హైమావతి సీనియర్ నాయకులు వీవీ సుబ్బారెడ్డి లుమండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి నేపథ్యంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. రైతులకు పాడి పంటలు సమృద్ధిగా పండాలని, వ్యవసాయ రంగం దినదిన అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా వెల్లడించారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు నిలిచే పండుగగా సంక్రాంతి ప్రత్యేకతను కలిగి ఉందని తెలిపారు. కుటుంబ సభ్యులు అందరూ ఒకచోట చేరి ఆనందంగా పండుగ జరుపుకోవాలని సూచించారు. రైతు కష్టాన్ని గుర్తించే పండుగ సంక్రాంతి అని అన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే పండుగగా ఈ సంక్రాంతి నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించే పండుగ ఇదేనని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో శాంతి, సమృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. సంప్రదాయాలను కాపాడుకుంటూ ఆధునికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా ప్రమాదాలకు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి అందరి జీవితాల్లో నూతన ఆశలు నింపాలని కోరుకున్నారు. ఈ సంక్రాంతి ప్రతి కుటుంబానికి శుభప్రదంగా ఉండాలని ఆకాంక్షించారు.

## సోమిరెడ్డిచే గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఇనుకుర్తి గిరిజనులకు మంగళవారం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ముదిగేడు టిడిపి సీనియర్ నాయకులు ఏఎంసి డైరెక్టర్ అక్కెం సుధాకర్ రెడ్డి దాతృత్వంతో గిరిజనులకు దుప్పట్లు, టవళ్లు అందించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పేదలకు సాయం చేయాలనే తలంపుతో ఈ కార్యక్రమం చేపట్టారు. గిరిజనులకు దుప్పట్లు, టవళ్ళు అందజేసిన సుధాకర్ రెడ్డిని ఈ సందర్భంగా సోమిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కనీస వేతన సలహా బోర్డు చైర్మన్ పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, పొదలకూరు పిఎసిఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు, పిఎసిఎస్ డైరెక్టర్ కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, ఇనుకుర్తి సర్పంచ్ పెదమల్లు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని బీజేపీ మండల అధ్యక్షులు అంబటి ఈశ్వర్ రెడ్డి మండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి నేపథ్యంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. రైతులకు పాడి పంటలు సమృద్ధిగా పండాలని, వ్యవసాయ రంగం దినదిన అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా వెల్లడించారు.